


# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 169

పేజీలు : 6 వెల రూ.4/-

**Circulated by :** Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

గురువారం 16 నవంబరు 2023







## అంతర్జాతీయ తెలుగు మహాసభలకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ కి ఆహ్వానం





**రాజమహేంద్రవరం,కలంకౌంటర్ :** ఆంధ్ర సారస్వత పరిషత్ సంస్థ , చైతన్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో అంధ్రమేవ జయతే! అన్న నినాదంతో తెలుగు భాషా వైభవాన్ని విశ్వవ్యాప్తం చేసే దిశగా 2024 జనవరి 5,6,7 తేదీల్లో అంతర్జాతీయ తెలుగు మహాసభలు జరగనున్నాయి. శ్రీ రాజరాజనరేంద్రుల వారి పట్టాభిషేక మహొత్సవ సహస్రాబ్ది సందర్భంగా సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరం, గైట్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణం లో అంతర్జాతీయ తెలుగు మహా సభలు నిర్వహిస్తున్నారు. జనవరి 5న ఉదయం 9 గంటలకు జరిగే ప్రారంభోత్సవ సభకు ముఖ్య అతిధిగా అంధ్ర ప్రదేశ్ గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ ను స్వయంగా రాజ్ భవన్ లో కలసి ఆహ్వానించినట్లు పరిషత్ అధ్యక్షులు డా.గజల్ శ్రీనివాస్, చైతన్య విద్యా సంస్థల వ్యవస్థాపకులు చైతన్య రాజు తెలిపారు. తెలుగు మహా సభలలో నిర్వహించే అనేక అంశాలపై వివరణ ఇవ్వగా గవర్నర్ ఎంతో ఆసక్తిగా విన్నారని చెప్పారు. తెలుగు మహా సభలకు ఎంతో సహకరిస్తున్న సేవా తత్పరులు, తెలుగు భాషాభిమాని చైతన్య రాజుని గవర్నర్ ప్రత్యేకంగా అభినందించారని డా.గజల్ శ్రీనివాస్ తెలిపారు.

## పొత్తులను నమ్ముకోలేదు..నా ధైర్యం మీరే

- బీసీల తోకలు కట్ చేస్తానని అహంకారంగా మాట్లాడింది చంద్రబాబే
- ఏదైనా పని చేయాలంటే పాలకులకు చిత్తశుద్ధి ఉండాలి
- ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- పల్నాడు జిల్లా మాచర్ల వద్ద వరికపుడిశెల ఎత్తిపోతల పథకం పనులకు సీఎం జగన్ శంకుస్థాపన








**పల్నాడు జిల్లా,కలంకౌంటర్ :** పల్నాడుకు కృష్ణమ్మ జలాలు అందించబోతున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పల్నాటి సీమ రూపురేఖులను సమూలంగా మార్చే దిశగా అడుగులు వేస్తూ పల్నాడు జిల్లా మాచర్ల వద్ద వరికపుడిశెల ఎత్తిపోతల పథకం పనులకు సీఎం జగన్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన బహిరంగ సభలో మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా గత పాలకులు ప్రాజెక్టు చేపట్టారు. ప్రస్తుతం అన్ని అనుమతులు వచ్చిన తర్వాతే ఈ ప్రాజెక్ట్‌కు శంకుస్థాపన చేశాం. ఏదైనా పని చేయాలంటే పాలకులకు చిత్తశుద్ధి ఉండాలని సీఎం పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టును దశలవారిగా మాచర్ల, వినుకొండ, ఎర్రగొండపాలెం వరకు తీసుకెళ్తాం. ఈ ప్రాజెక్టు ద్వారా తాగు, సాగునీరు అందింబోతున్నాం. పౌరుషాల పల్నాడు గడ్డను అభివృద్ధి గడ్డగా



# గాజుల అలంకరణలో దుర్గమ్మ : తరలివస్తున్న భక్తులు





**విజయవాడ,కలంకౌంటర్ :** ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ అమ్మ వారు గాజుల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఇంద్రకీలాద్రి అమ్మ వారి ఆలయంలో ప్రతి ఏడాది కార్తీక మాసంలో గాజుల అలంకరణలో అమ్మవారి దర్శనమిస్తుంటారు. ప్రతీఏడు మాదిరిగానే ఈసారి కూడా గాజుల అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారు. అమ్మవారి మూల విరాట్‌తో పాటు, ఆలయ ప్రాంగణమంతా గాజులతో ఆలయ అధికారులు అలంకరించారు. గాజుల అలంకరణలో ఉన్న దుర్గమ్మను దర్శించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివస్తున్నారు.

# వనభోజనాలకు ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ని ఆహ్వానించిన ఆర్యవైశ్యులు





**పిడుగురాళ్ల,కలంకౌంటర్ :** కార్తీకమాసం సందర్భంగా ఈనెల 19వ తేదీన పల్నాడు జిల్లా పిడుగురాళ్ల సమీపంలోని కొండ మొదు కోటిరెడ్డి ఆశ్రమం లో జరగనున్న పిడుగురాళ్ల పట్టణ ఆర్యవైశ్య కార్తీక వన సమారాధన మహెూత్సవానికి ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తిని మరియు గురజాల శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డిని ముఖ్యఅతిదులు గా ఆహ్వానించిన పిడుగురాళ్ల పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు ప్రజాప్రతినిధు పిడుగురాళ్ల మునిసిపల్ చైర్మన్ కొత్త వెంకట చిన్న సుబ్బారావు,మాజీ చైర్మన్ భవనాసి యల్లారావు,ఉమ్మడి గుంటూరు జిల్లాల ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు గుండా రామారావు, కన్యకా పరమేశ్వర అమ్మవారి దేవస్థానం అధ్యక్షులు కొత్త రఘురామయ్య,మాజీ అధ్యక్షులు కట్టమూరి శంకర్రావు,ఆర్యవైశ్య కళ్యాణ మండపం అధ్యక్షులు సైదారావు తదితరులున్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న సినీ నటి హన్సిక



**విజయవాడ,కలంకౌంటర్ :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంకు విచ్చేసి, అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖ సినీ నటి హన్సిక,'మై నేమ్ ఈజ్ శృతి' చిత్ర బృందం.. శ్రీ అమ్మవారి దర్శనానంతరం వీరికి వేదాశీర్వచనం చేసి శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం అందజేసిన ఆలయ అర్చకులు..

# చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి వివరాలను కోర్టుకు సమర్పించిన న్యాయవాదులు

**వెలగపూడి,కలంకౌంటర్ :** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో వాదనలు కొనసాగాయి. సీఐడీ తరపున ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదనలు వినిపించారు. మరోవైపు చంద్రబాబు కంటి ఆపరేషన్, ఆరోగ్య పరిస్థితి వివరాలను ఆయన తరపు న్యాయవాదులు హైకోర్టుకు సమర్పించారు. వైద్యుల సూచనల మేరకు నివేదికను మెమో ద్వారా కోర్టుకు అందించారు. చంద్రబాబు కుడి కంటికి శస్త్రచికిత్స నిర్వహించాం. ఆయన కోలుకోవడానికి తప్పనిసరిగా మందులు వాడాలి. ఐదు వారాల పాటు ఐ చెకప్ కోసం షెడ్యూల్ ఇచ్చాం. కంటికి 5 వారాల పాటు ఇన్‌ట్రా ఆక్యులర్ ప్రెజర్ చెక్ చేసుకోవాల్సి ఉంటుంది. 5 వారాల పాటు కంట్లో చుక్కల మందులు వేసుకోవాలి. చంద్రబాబు గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్నారు. గుండె పరిమాణం పెరిగింది. గుండెకు రక్తం సరఫరా చేసే రక్తనాళాల్లో సమస్యలున్నాయి. మధుమేహం అదుపులో ఉంది. జాగ్రత్తలు పాటించాలి. ఆయనకు తగినంత విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించిన నివేదికను కోర్టుకు అందించారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను సందర్శించిన వెలంపల్లి







**విజయవాడ,కలంకౌంటర్ :** స్థానిక పశ్చిమ నియోజకవర్గంలోని 34, 37, 52, 56 డివిజన్లలో 4 సచివాలయాల పరిధిలో బుధవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు సందర్శించారు. అనంతరం వైద్యం చేయించుకున్న ప్రజలకు మందులు పంపిణీ చేసి వైద్య పరీక్షలు ఏ రకంగా చేస్తున్నారో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ 4 సచివాలయల పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను నిర్వహించామన్నారు. అన్ని శాఖల సమన్వయంతో ఆరోగ్య సురక్ష క్యాంపు చాలా విజయవంతంగా సాగుతుందన్నారు. ఉదయం నుంచి వందలాది మంది వైద్యం చేయించుకుంటున్నారన్నారు. ఎటువంటి వ్యాధి ఉన్న వైద్యం అందిస్తున్నారన్నారు. మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. ప్రతి రోజు 2 వేల నుండి 3 వేల మంది వరకు వైద్యం చేయించుకుంటున్నారన్నారు.అందరి సమన్వయంతో క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. గతంలోఎన్నడూ లేని విధంగా ఇంటి ముంగిట్లోకి వైద్యం తేవడం జరిగిందన్నారు. ఇది ఓ మంచి కార్యక్రమం అని కొనియాడారు. దేశంలో ఎక్కడ లేని కార్యక్రమాన్ని సీఎం ప్రవేశ పెట్టారన్నారు. ప్రజలందరికీ మంచి వైద్యం అందించేందుకు ఈ క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందరూ సద్వినియోగ పరుచుకోవాలని పిలుపునిచ్చారు. సీఎం ఎవరైనా వారికి ప్రోటోకాల్ ఉంటుంది. దాని ప్రకారం వెళ్తారని ఒకసారి ఆలోచన చేయాలని కోరారు. చంద్రబాబు సీఎం గా ఉన్నప్పుడు అలా వెళ్ళలేదా అని ప్రశ్నించారు. చంద్రబాబు, లోకేష్,పవన్ కళ్యాణ్ కి దమ్ము ఉంటే పులివెందులలో పోటీ చెయ్యాలి సవాల్ విసిరారు. నియోజకవర్గమే లేని వ్యక్తి పవన్ కళ్యాణ్ అని ఎద్దేవా చేశారు. వీళ్లంతా దేనికి పనికిరాని వ్యక్తులని దుయ్యబట్టారు. నాదెండ్ల మనోహర్ కళ్ళు మందగించినట్టు ఉన్నాయని, ప్రజలు అంత సంతోషంగా ఉన్నారన్నారు. సామాన్యుడు మంచిగా ఉంటున్నారు అది పవన్ కళ్యాణ్ చూసి ఓర్వలేక పోతున్నారన్నారు. వైసీపీ అధ్వర్యంలో ప్రతి పిల్లవాడికి అమ్మవడి ఇస్తున్నామన్నారు. కక్కుర్తి పడే పద్ధతి మా ప్రభుత్వంకి లేదన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన బాగ్యలక్ష్మి, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు బండి పుణ్యశీల, యాలకల చలపతిరావు, 52వ డివిజన్ వైసీపీ ఇంచార్జీ తంగెళ్ళ రామచంద్రరావు,తదితర కార్పొరేటర్లు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సచివాలయం కన్వీనర్లు గృహ సారథులు, నగర పాలక సంస్థ అధికారులు, సచివాలయం సిబ్బంది, ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

# సమావేశంలో మాట్లాడుతున్నా కోనా

● సచివాలయం ప్రారంభిస్తున్న కోనా ● ప్రభుత్వ పథకాలు ప్రజలకు విస్తరిస్తున్న కోనా ● ప్రజాలయాలు సచివాలయాలు:ఎం ఎల్ ఏ కోనా రఘుపతి ● ప్రజల వద్దకే పాలన ● గ్రామాల అబివృద్ధికి సచివాలయాలు పునాది







**పిట్టలవాని పాలెం,బాపట్ల జిల్లా,కలంకౌంటర్ :** సచివాలయలు ప్రజలకు ఆలయాలు గా ఉన్నాయి అని ఎం ఎల్ ఏ కోనా రఘుపతి అన్నారు. మండలంలోని సంగుపాలెం కోడూరు గ్రామంలో సచివాలయాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటగా మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వై ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో భాగంగా పార్టీ జండా ను ఆవిష్కరించారు. అనంతరం సచివాలయ ప్రారంభం చేశారు. కార్యక్రమం ను ఉద్దేశించి కోనా మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత దగ్గర చేయటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేశారన్నారు. గతంలో ఎన్నో రోజులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగిన అవ్వని పనులు ఇప్పుడు తమ గ్రామంలో ఎక్కువ కాలం తిరగకుండ చేయించుకోవచ్చు అన్నారు. సుమారు11మందికి పైగా సిబ్బంది అనేక శాఖలకు చెందిన వారు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. ఈ వ్యవస్థ వ్యవస్థ ద్వారా గ్రామాల అబివృద్ధి త్వరిత గతిన జరుగుతుంది అన్నారు.అనంతరం రాష్ట్రానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి గ్రామంలో అమలు అవుతున్న నవరత్నాల పథకాలలో లబ్ధి పొందుతున్న విధానాన్ని ప్రజలకు వివరించారు.మేనిఫెస్టో ని భగవత్ గీత, ఖురాన్, బైబిల్ గా భావించే పార్టీ వైసీపీ అన్నారు. ఈ గ్రంధాలు ప్రజలకు ఎలా మార్గదర్శకమో మ్యానిఫెస్టోలో ఉన్న ప్రతి అంశం అమలు చేయడం అంత ముఖ్యం అన్నారు. అన్ని అంశాలు నవరత్నాల రూపంలో అమలు చేసి గ్రామాల అబివృద్ధి కి, ప్రజల అబివృద్ధికి దోహద పడింది వైసీపీ వలనే అన్నారు. పార్టీలు, కులాలు, మతాలు చూడకుండా పారదర్శక పాలన అందించటం తమ ప్రభుత్వం కె సాధ్యం అయ్యింది అన్నారు. గ్రామ ప్రజలు ఎం ఎల్ ఏ కోనా ను అబివృద్ధిలో భాగంగా తమకు రోడ్డు నిర్మాణం కావాలి అని అడిగారు. సమస్య పై సానుకూలంగా స్పందించి త్వరలో పరిష్కారం చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లీలా శ్రీనివాసరెడ్డి, దేవేంద్ర రాజు, హుస్సేన్, బడుగు ప్రకాష్, గంగయ్య, ఎనికేపల్లి శివకుమారి, ఉపసర్పంచ్ శ్రీనివాసరావు, కోటేశ్వరరావు, ఎంపీడీఓ శేషామాంబ, ఈఓపిర్డ్ పద్మజ, కార్యదర్శి సుజాత, నాయకులు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిధులు

● గ్రంధాలయాలు విజ్ఞాన బాండా గారాలు



**పిట్టలవానిపాలెం(బాపట్ల జిల్లా),కలంకౌంటర్ :** శాఖ గ్రంధాలయం పిట్టలవానిపాలెం నందు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా, గ్రంధాల అధికారి మోర్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేసారు. ఈ పుస్తకాలు విద్యార్థిని విద్యార్థులకు మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించే విధంగా పుస్తకాలు ఏర్పాటు చేసారు. పుస్తక ప్రదర్శన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన సమరసత సేవ ఫౌండేషన్ బాపట్ల జిల్లా ధర్మ ప్రచారక్ శ్రీ జంజనం హేమ శంకర్ రావు , బాపట్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తూనుగుంట్ల శ్రీనివాసరావు , సమరస సేవ ఫౌండేషన్ మోటివేటర్ కల్లేపల్లి గౌరీ శంకర్ పుస్తక ప్రదర్శనను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో గవర్నమెంట్ హై స్కూల్ తెలుగు ఉపాధ్యాయులు శ్రీనివాసరావు , గ్రంథాలయ అభివృద్ధి కమిటీ మెంబర్స్, అక్కల సుబ్బారెడ్డి పాల్గొన్నారు. హేమ శంకర్ రావు మాట్లాడుతు విద్యార్థిని విద్యార్థులకు గ్రంథాలయాలను ఉపయోగించుకోవడం వల్ల పుస్తకాల పఠనం వల్ల జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అని తెలిపారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలని చదువుకోవడం వల్ల ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని గ్రంధాలయాలు ఆధునిక దేవాలయాలని తెలియజేశారు. గౌరీ శంకర్ మాట్లాడుతూ ప్రతి సబ్జెక్టులో విద్యార్థిని విద్యార్థులు ఉన్నత స్థాయిలో చేరాలంటే గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలని అన్నారు. తూనుగుంట్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ, స్వాతంత్ర ఉద్యమంలో గ్రంధాలయాలు ఎంతో కీలకమైన పాత్ర పోషించాయి అన్నారు. గ్రంధాలయాల కోసం ఎంతోమంది ఉద్యమకారులు పోరాటం చేశారని అలాంటి గ్రంథాలయాలు నేడు సెల్ ఫోన్ వలన పాఠకులు తగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రతి ఒక్కరు గ్రంథాలు ఉపయోగించు కోవాలి అని తెలియజేశారు. గ్రంధాల అధికారి మోర్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ వారోత్సవాల్లో వివిధ రకాల పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థి విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని మంచి బహుమతి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి




**పిట్టలవాని పాలెం(బాపట్ల జిల్లా),కలంకౌంటర్ :** ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి అని తహసీల్దార్ కవిత అన్నారు. మండలంలోని ఖాజీపాలెం కె వి ఆర్, కె.వి.ఆర్ & ఎం కె ఆర్కళాశాల నందు బుధవారం విద్యార్థులకు ఆ అగహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ విద్యార్థుల ఓటు హక్కు ఎలా వినియగించుకోవలో తెలియజేసారు. అంతే కాకుండా విద్యా వంతులు గ్రామాలలో ప్రతి ఒక్కరికి ఓటు యొక్క విలువ తెలియజేయాలి అన్నారు. ఒక్క ఓటు సమాజాన్ని మారుస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ అమానుల్లా ఖాన్, వి ఆర్ ఓ లు సుబ్బారావు,విద్యార్థులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గెలిచిన నియోజకవర్గానికి వెళ్లాలన్నా వణికిపోతున్న జగన్

● టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



**అమరావతి,కలంకౌంటర్ :** పుట్టిన ఊరు, గెలిచిన నియోజకవర్గం అయిన పులివెందుల వెళ్లాల్సి వచ్చినా ఏపీ సీఎం జగన్ రెడ్డి గజగజా వణుకుతున్నాడని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. పరదాలు, బారికేడ్లు, ముందస్తు అరెస్టులు, దుకాణాల మూసివేత, చెట్ల నరికివేత ఇన్ని చేసినా ఓట్లేసిన జనాన్ని చూడాలంటే జగన్ రెడ్డికి భయమని తెలిపారు. సొంత నియోజకవర్గ ప్రజల్ని ఎదుర్కోలేని పిరికి పంద జగన్ అని నారా లోకేష్ పేర్కొన్నారు. తన ఎన్నికల ప్రత్యర్థి, టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవిని చూసినా భయపడుతున్నాడన్నారు. రాజకీయ కక్ష సాధింపునకు పోలీసుల్ని పార్టీ కార్యకర్తల్లా వాడుకుంటున్నాడని పేర్కొన్నారు. రవి అక్రమ అరెస్టని తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. ఆయనకి ఏం జరిగినా జగన్, పోలీసులదే బాధ్యత అని నారా లోకేష్ పేర్కొన్నారు

# పొత్తులను నమ్ముకోలేదు.. నా ధైర్యం మీరే

(మొదటిపేజీ తరువాయి)

మారుస్తున్నాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలతో పాటు మహిళా సాధికారితకు కృషి చేశాం. రూ.2 లక్షల 40 వేల కోట్లు అక్క చెల్లెమ్మల ఖాతాల్లోకి వెళ్లాయి. డీబీటీ నాన్‌డీబీటీ ద్వారా రూ.4 లక్షల 10వేల కోట్లు అందించాం. కోవిడ్ సమయంలోనూ సంక్షేమ పథకాలు అందించామని సీఎం చెప్పారు.

**చంద్రబాబుకు ప్రజల సంక్షేమం పట్టదు :** ఎంతటి కష్టకాలంలోనూ అభివృద్ధి సంక్షేమాన్ని ఆపలేదు. చంద్రబాబుకు ప్రజల సంక్షేమం పట్టదు. చంద్రబాబు పాలనలో మోసాలు, వెన్నుపోటు, అబద్ధాలే. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉండి ఒక్కటైనా మంచి కార్యక్రమం చేపట్టలేదు. కుప్పం ప్రజలకే నీళ్లు ఇవ్వని చంద్రబాబు ఇతర ప్రాంతాలను బాగు చేస్తారా? కన్నతల్లికి అన్నం పెట్టనివాడు పిన్నతల్లికి బంగారు గాజులు కొనిస్తాడా?" అంటూ సీఎం జగన్ దుయ్యబట్టారు. సొంత మామకే వెన్నుపోటు పొడిచిన వ్యక్తి చంద్రబాబు. ప్రజలకు వెన్నుపోటు పొడవకుండా ఉంటారా?. చంద్రబాబు మారానని చెబితే ఎవరూ నమ్మే పరిస్థితి లేదు. ఎస్సీల్లో ఎవరైనా పుట్టాలనుకుంటారా అన్నది చంద్రబాబే. బీసీల తోకలు కట్ చేస్తానని అహంకారంగా మాట్లాడింది చంద్రబాబే. మానత్వం లేని మనిషి చంద్రబాబు. ఎన్నికలు వస్తున్నాయి కాబట్టి తాను మారానని చంద్రబాబు చెబుతారు. ఎన్ని ట్యాబ్లెట్లు, ఇంజెక్షన్లు ఇస్తే చంద్రబాబులో మానవత్వం వస్తుంది. కేజీ బంగారం, బెంజ్ కారు ఇస్తామని చంద్రబాబు హామీలు ఇస్తారు. ఇప్పటి గురించి చెప్పడు కానీ 50 ఏళ్ల తర్వాత గురించి బాబు మాట్లాడతాడు. 31 లక్షల మంది అక్క చెల్లెమ్మలకు ఇళ్లు ఇస్తున్నాం. మంచి జరిగితేనే ఓటేయండని చెప్పే ధైర్యం మాది. అన్ని వర్గాలకు మంచి చేశాం కాబట్టే ధైర్యంగా ఉన్నాం. పొత్తులను మేం నమ్ముకోలేదు. నా ధైర్యం ప్రజలు..అందుకే మధ్యలో దళారుల్ని పెట్టుకోలేదని సీఎం జగన్ పేర్కొన్నారు.

# బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి - గుడివాడ డిఎస్పి శ్రీకాంత్




**గుడివాడ,కలంకౌంటర్ :** బాల్యవివాహాలను అరికడదాం అనే అంశంపై గుడివాడ 13వ వార్డు సచివాలయ ప్రాంగణంలో టూ టౌన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో డీఎస్పీ పి శ్రీకాంత్, సంబంధిత శాఖల ఉద్యోగులు, ప్రతినిధులు మరియు బాలికలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలివివాహాల వల్ల కలిగే అనర్ధాలను డి.ఎస్.పి శ్రీకాంత్ వివరించారు. బాల్య వివాహాలను అరికట్టడంలో తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు చైతన్యవంతులై బాల్య వివాహలను నిర్మూలించాలని డిఎస్పి శ్రీకాంత్ పిలుపునిచ్చారు. బాల్య వివాహాల వల్ల కలిగే భవిష్యత్తులో తలెత్తే సమస్యలపై ఐసిడిఎస్ అధికారులు తెలియచేశారు.అవగాహన సదస్సులో టూ టౌన్ సి.ఐ తులసీదర్ , గుడివాడ అర్,ఐ నాగబాబు, ఆశ, అంగన్వాడి తదితర ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, స్థానిక పెద్దలు మామిళ్ళ ఎలీషా, సురేఖ విద్యార్థులు పాల్గొన్నారు.

# దాతృత్వం చాటుకున్న కిషోర్ కుమార్



**మధిర, కలంకౌంటర్ :** వైఎస్ఆర్ టిపీ మధిర నియోజకవర్గ కోఆర్డినేటర్ దొంతమాల కిషోర్ కుమార్ దాతృత్వం చాటుకున్నారు. మధిర అసెంబ్లీ స్థానానికి దొంతమాల కిషోర్ కుమార్ ప్రజా కాంగ్రెస్ పార్టీ తరఫున నామినేషన్ దాఖలు చేశారు. కొన్ని అనివార్య కారణాలవల్ల ఆయన ఈరోజు నామినేషన్ను విత్ డ్రా చేసుకున్నారు. నామినేషన్ విత్ డ్రా చేసుకుంటే అధికారులు ఇచ్చిన నామినేషన్ ఫీజు రూ. 5000 రూపాయలను మానసిక వికలాంగుల సహాయార్థం మధిర మదర్ తెరిసా సేవాసదనం నిర్వాహకులు నల్లపు స్వర్ణలతకు వితరణగా అందజేశారు.

# నా ఊపిరి ఉన్నంతవరకు మీ వెంటే ఉంటా

● మాచర్ల ఎమ్మెల్యే ప్రభుత్వ విప్, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

**మాచర్ల,కలంకౌంటర్ :** ఈ ప్రాంతంలో ఒకసారి పోటీ చేసిన శాసనసభ్యుడు రెండోసారి గెలిచిన పరిస్థితి లేదు. కానీ 2009లో నేను మొదటిసారి నాన్న ఆశీస్సులతో, ఆ తర్వాత మీ ఆశీస్సులతో వరసగా ఈ నియోజకవర్గానికి మూడు సార్లు మంచి మెజార్టీతో ఎన్నికయ్యాను. నేను నా ఊపిరి ఉన్నంతవరకు మీ వెంటే ఉంటానని మాచర్ల ఎమ్మెల్యే ప్రభుత్వ విప్, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి స్పష్టం చేశారు. బుధవారం పల్నాడు జిల్లా మాచర్ల వద్ద వరికపూడిశెల ఎత్తిపోతల పథకం పనుల ప్రారంభ కార్యక్రమంలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో మాచర్ల ఎమ్మెల్యే ప్రభుత్వ విప్, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆనాటి కవిసార్వభౌముడు శ్రీనాధుడు 15 వ శతాబ్దంలో ఈ పల్నాడు ప్రాంతంలో పర్యటించినప్పుడే ఈ ప్రాంతంలో ఉన్న కరువు పరిస్థితిని వివరించారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరికను మీరు ఈ రోజు తీర్చబోతున్నారు. ధవళేశ్వరం ప్రాజెక్ట్ కట్టించిన కాటన్ దొరను గుర్తించుకున్నట్లు ఈ ప్రాంత ప్రజలు మిమ్మల్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటారు, ఇది ఆరు దశాబ్దాల కల, మా ప్రాంత రైతాంగాన్ని అందరూ మోసం చేశారు, జిత్తులమారి చంద్రబాబు 1996లో శంకుస్థాపన చేసి మా రైతాంగాన్ని మోసం చేశాడు, తర్వాత లోకేష్ కూడా ఇంకోసారి శంకుస్థాపన చేసి మోసం చేశాడు, మా ప్రాంతంలో సజ్జలు, జొన్నలు తిని బతికే పరిస్థితి, వర్షాభావ పరిస్థితుల వల్ల వలసలు ఎక్కువ, నాడు 2016లో జగనన్నా మీరు కరువు ధర్నా కార్యక్రమానికి వచ్చినప్పుడు వరికపూడిశెల ప్రాజెక్ట్ వస్తుందన్నారు, మీరు ఇచ్చిన మాటను, భరోసాను ఈ ప్రాంత రైతాంగానికి చెప్పాను, అన్ని అనమతులు తీసుకుని శంకుస్థాపన చేశారు, మా ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు ప్రత్యేకంగా ఢిల్లీలో కేంద్రంతో సంప్రదింపులు జరిపి అనుమతులు తీసుకొచ్చారు, ఇది మాచర్ల, వినుకొండ, ఎర్రగొండపాలెం మూడు నియోజకవర్గాల ప్రజలకు ఉపయోగకరం, పల్నాడు చరిత్రలో ఈ ప్రాజెక్ట్ నిలిచిపోతుంది, దీనికి వైఎస్సార్ వరికపూడిశెల ప్రాజెక్ట్‌గా నామకరణం చేయాలని ఈ ప్రాంత రైతాంగం కోరిక, మీరు ఆ పేరు పెట్టాలని కోరుతున్నాను, మా ప్రాంతంలో అభివృద్ధి లేదు, కక్షలు, కార్పణ్యాలు ఉండే చోట నాడు నాన్నగారు 2004లో సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ తీసుకొచ్చారు, తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారని, అభివృద్ధికి బీజం వేశారన్నారు. ఈ నియోజకవర్గంలో సంక్షేమ కార్యక్రమాల ద్వారా ఈ నాలుగున్నరేళ్ళలో రూ. 1,209 కోట్లు ప్రతి పేద కుటుంబానికి ఇచ్చారు, కరోనా సమయంలో మిగిలిన నాయకులు హైదరాబాద్‌లో దాక్కుంటే మీరు ఇక్కడ ఉండి ప్రతి పేద కుటుంబాన్ని ఆదుకున్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు రూ. 1,115.66 కోట్లు ఇచ్చారు, మొత్తం రూ. 2,325.22 కోట్లు మా నియోజకవర్గానికి సహాయం చేశారు, చంద్రబాబు ఏ ఒక్క పేద కుటుంబానికి సహాయం చేయకపోగా అనవసర ఆరోపణలు చేస్తున్నాడు, నక్కజిత్తుల చంద్రబాబు ఎల్లోమీడియాను అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేస్తున్నాడు. అన్నా రాబోయే 30 ఏళ్ళు ఈ రాష్ట్రానికి మీరే సీఎంగా ఉంటారు, మీకు ఆ దేవుడి ఆశీస్సులు, ప్రతి పేదవాడి గుండె చప్పుడు మీ వెంటే ఉంటాయి, అన్నా మీ నీడను కాదు కదా మీ చిటికెనవేలును తాకే దమ్ము కూడా ఈ రాష్ట్రంలో ఎవరికీ లేదు, అన్నా మా ప్రాంత సమస్యలు కూడా మీరు తీర్చాలని కోరుకుంటున్నాను, మా ప్రాంతంలో మరో 100 పడకల ఆసుపత్రిని ఇవ్వాలని కోరుకుంటున్నాను, వర్షాభావ పరిస్థితి వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారు, జలకళ ద్వారా బోర్లు వేయాలని కోరుకుంటున్నాను, మాచర్ల పట్టణానికి మంచినీటి స్కీమ్ పనులు ఆలస్యం అవుతున్నాయి, అవి కూడా త్వరితగతిన పూర్తిచేయాలని కోరుతున్నాను, మా ప్రాంతంలో ఆటోనగర్ కోసం రూ. 5.62 కోట్లు కేటాయించాలని కోరుతున్నాను, స్థానికంగా రోడ్ల అభివృద్ధికి రూ. 8 కోట్లు కేటాయిస్తే అన్నీ పూర్తవుతాయి. కారెంపూడి మండలంలో లిఫ్ట్ ఇరిగేషన్‌కు రూ. 1.50 కోట్లు కేటాయిస్తే అది పూర్తవుతుంది, నాగార్జునసాగర్ కట్టినప్పుడు క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న నాటి ఉద్యోగులు, వారి పిల్లలకు కూడా ఆ క్వార్టర్స్ వారికి ఇవ్వాలని కోరుకుంటున్నాను, మీపై ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా ప్రజల గుండెల్లో ఉన్నారన్నారు.

## కేసీఆర్ పాలనలో రాష్ట్రం దోపిడీకి గురైంది భట్టి విక్రమార్క



**మధిర, కలంకౌంటర్ :** కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం దోపిడికి గురైందని,ఫామ్ హౌస్ కే పరిమితమైన వ్యక్తికి ప్రజల సమస్యలు ఎలా తెలుస్తాయని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం ఎర్రుపాలెం మండలంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో భట్టి మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ మిగులు బడ్జెట్‌తో ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిందని కానీ కేసీఆర్ పాలనలో రాష్ట్రం దోపిడీకి గురైందన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు దిశగా కాంగ్రెస్ ఉందని తెలిపారు.రాష్ట్రం సంపదను పదికొక్కుల్లా దోచుకొని కాంగ్రెస్ పార్టీ ని విమర్శించడానికి సిగ్గుండాలని తెలిపారు.ప్రజలపక్షాన పోరాడేందుకే రాష్ట్రంలో తిరిగానని అన్నారు.ఫామ్ హౌస్ కే పరిమితమైన వ్యక్తికి ప్రజల సమస్యలు ఎలా తెలుస్తాయి అని ప్రశ్నించారు. సంపద కలిగిన రాష్ట్ర కనుక 6 గ్యారంటీలు ప్రకటించామన్నారు.భట్టికి మద్దతుగా టిడిపి,వైయస్సార్ టిపి శ్రేణులు భారీగా తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ అధికారులకు వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు కాంగ్రెస్ పక్షాన నిలబడి హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మేధావులకు గ్రంథాలయాలే పునాదిరాళ్లు





**మచిలీపట్నం,కలంకౌంటర్ :** జాతీయ గ్రంథాలయాల 56వ వార్షికోత్సవం పరిష్కరించుకొని కృష్ణాజిల్లా గ్రంథాలయంలో మంగళవారం మచిలీపట్నం సాహితి మిత్రుల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు వహించిన సాహితీ మిత్రులు సంస్థ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ మేధావులకు పునాదిరాళ్లు గ్రంథాలయాలని అన్నారు. విద్యార్థులకు, నిరుద్యోగులకు గ్రంథాలయలే దేవాలయాలని అన్నారు. గత 56 సంవత్సరాలుగా కొన్ని కోట్ల మందికి గ్రంథాలయాలు ద్వారా సేవలు అందించడం జరిగిందని అన్నారు. ఒక మంచి పుస్తకం 100 మంది మంచి మిత్రులతో సమానం అని బాలాజీ అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మచిలీపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ టీ పెద్దిరాజు మాట్లాడుతూ గ్రంథాలయాలు మన వ్యవస్థకు సంపదని అన్నారు. ప్రభుత్వం గ్రంథాలయాలకు నిధులు కేటాయించి గ్రామీణ స్థాయి వరకు విస్తరించి ప్రజలకు అందుబాటులో తీసివేయడం జరిగిందని అన్నారు. గ్రంథాలయాల అభివృద్ధి కోసం అందరూ కృషి చేయాలి అన్నారు. మచిలీపట్నం అసోసియేషన్ బార్ అధ్యక్షులు తుంగల హరిబాబు మాట్లాడుతూ న్యాయవాదులకు గ్రంథాలయాలు గుండెకాయ వంటివన్నీ అన్నారు. ఇందులో మహనీయుల గురించి నేటి సమాజంలో స్థితిగతుల గురించి తెలుసుకోవాలంటే విద్యార్థులు కచ్చితంగా గ్రంథాలయాలకు రావడం చేసుకోవాలని అన్నారు హిందూ కళాశాల పూర్వ చరిత్ర ప్రధానోపాధ్యాయులు సవరం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎందరో నిరుద్యోగులను ఉద్యోగులుగా మారడానికి గ్రంథాలయాలు ఉపయోగపడిన విషయం తెలుసుకోవాలన్నారు. విజ్ఞాన భాండాగారాలుగా గ్రంథాలయాలు భాసిలు తున్నాయని అన్నారు.. కళలు, సంస్కృతి సాహిత్యాలు గురించి తెలుసుకోవాలంటే గ్రంథాలయాలను ప్రతి ఒక్కరూ సందర్శించాలని, కృష్ణా జిల్లా గ్రంథాలయానికి ప్రత్యేకత ఉందని, ఎన్నో విలువైన గ్రంథాలు ఇక్కడ లభ్యమవుతున్నట్లు భవిష్యలి అన్నారు. సమాజానికి ప్రజలకు మధ్య గ్రంథాలయాలు వారధి వలె పనిచేస్తున్నాయని తెలుగు భాష సాంస్కృతి సమైక్య కార్యదర్శి అప్పినీడి పోతురాజు అన్నారు. తెలుగు భాష గొప్పతనాన్ని తెలుసుకోవాలంటే గ్రంథాల్లోయాల్లోని గ్రంథాలు చదవవలసిందేనని అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా గ్రంథాలయాల సంస్థ కార్యదర్శి ఎన్ డి వి నగేష్ మరియు బార్ అసోసియేషన్ కార్యదర్శి కొట్టే రఘురాం సీనియర్ న్యాయవాదులు గరిమల ప్రభాకర్ రావు కమ్మిలి విజయకుమార్ మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు అడపా మురళి, వన్నం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం కు చెందిన ఆముదాలపల్లి శివ పూర్ణనీ విజేత అనే బిరుదుతో సాహితి మిత్రులు సన్మానించారు.

## రాజకీయ లబ్ధి కోసమే భట్టి పోరాటం లింగాల కమల్ రాజు



**మధిర,కలంకౌంటర్ :** భట్టి పోరాటం చేస్తే దళిత బంధు వచ్చిందంటూ మాట్లాడటం విడ్డూరంగా ఉందని బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు పేర్కొన్నారు.బుధవారం ముదిగొండ మండలంలోని చిరుమర్రి, పమ్మి, మల్లన్న పాలెం, గంధసిరి గ్రామాల్లో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావుతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బట్టి విక్రమార్క ఆరాటం పోరాటం కేవలం మధిర ప్రజల ఓట్లతో గెలిచి వారిని మోసం చేసి రాజకీయ లబ్ధి పొందటమేనన్నారు. బట్టి ని మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే మధిర ప్రజల కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం చేసింది శూన్యమని ఈ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి నాకు ఒక అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. భట్టి పోరాటం చేస్తే కెసిఆర్ భయపడతాడా ఈయన పోరాటం వల్ల దళిత బంధు వచ్చిందంటూ మాట్లాడడానికి సిగ్గుండాలని.. ఎక్కడ చేసిండు భట్టి పోరాటం ఆయన ఎక్కడైనా జండా పట్టుకుని ధర్నా చేశాడా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలేవరు నమ్మడం లేదు కాబట్టే ఆరు గ్యారెంటీ హామీలు అంటున్నారని ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు భూస్థాపితం చేయటం ఖాయమన్నారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, నిరంతర విద్యుత్ సరఫరా, రైతన్నలకు ఉచిత విద్యుత్, రెట్టింపు ఆసరా పెన్షన్ లాంటి సంక్షేమ ఫలాలను ప్రతి ఇంటికి అందించిన ఘనత కేసీఆర్ దని అలాంటి కెసిఆర్ కి ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కారు గుర్తుపై ఓటేసి మద్దతుగా నిలవాలి అన్నారు.. ఈ ప్రచార కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ప్రజలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ పి.ఎం. విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి - నళినీ దేవి



**కందుకూరు,కలంకౌంటర్ :**విశ్వ కర్మలు దేశ నిర్మాతలని, అటువంటి విశ్వ కర్మలలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరూ పి.ఎం.విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బిజెపి రాష్ట్ర మీడియా విభాగం ప్యానలిస్ట్, కందుకూరు నియోజక వర్గ బిజెపి ఇంఛార్జి ఉన్నం. నళినీ దేవి బుధవారం ఒక ప్రకటన లో విజ్ఞప్తి చేశారు. ఈ పథకం విశ్వ కర్మ కుటుంబం లోని ఒక్క సభ్యునికి మాత్రమే వర్తిస్తుందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, గతంలో పి.ఎం. ఇజిపి, పి.ఎం. స్వనిధి ముద్రా వంటి పథకాల ద్వారా లబ్ది పొందిన వారు ఈ పథకానికి అర్హులు కాదన్నారు. అంతే కాకుండా లబ్దిదారులు గత 5 సంవత్సరాలలో స్వయం ఉపాధి తోబాటు, ఇతర వ్యాపారాల అభివృద్ధి కొరకు ఎలాంటి రుణ ఆధారిత పథకాలలో భాగంగా రుణాన్ని తీసుకొని ఉండరాదని నళిని దేవి పేర్కొన్నారు.

## సేవ లో ఉన్న ఆనందం మరి దేనిలో ఉండదు - ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి

● గ్రావెల్ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే





**కందుకూరు,కలంకౌంటర్ :** సేవలో ఉన్న ఆనందం మరి దీనిలో ఉండదు అని శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి అన్నారు. బుధవారం గుడ్లూరు మండలం చిన్న లాటిరిపి నుండి చిన్నపవని వరకు కూరపాటి అంజిరెడ్డి,సూరే మాలకొండ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ వారు సుమారు 15 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రావెల్ రోడ్డును శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సేవలో ఉన్న ఆనందం మరి దేనిలో ఉండమని అన్నారు. సేవ చేయటానికి కూడా ఒక అదృష్టం కావాలని అలాంటి మంచి మనసు ఉన్న అంజిరెడ్డి సూర్య మాలకొండ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కూరపాటి ఉమాపతి రెడ్డి సర్పంచ్ మొగిలి శివ పార్వతి,ఎంపీపీ పులి రమేష్,చిన్నపవని సర్పంచ్ దామ సీతరామయ్య, గుడ్లూరు మండలం వైఎస్ఆర్సీపీ కన్వీనర్ కాపులూరి కృష్ణ యాదవ్ చెన్ను ప్రసాద్, నాగేశ్వర రావు( చిన్నపవని) కృష్ణారెడ్డి,ఆక్స్, మాధు రెడ్డి, మలకొండ రెడ్డి, చల్లా విష్ణుష్, మాజీ ఎంపీపీ ఏసుదాసు,గుండ్లపల్లి నాగరాజు, దేగా మహేష్, చిత్తారి నాగయ్య, సుబ్బారెడ్డి, నాగేశ్వర రావు, లక్ష్మణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## సుబ్బారావు గురుస్వామి ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో అయ్యప్ప మాలధారణ



**బాపట్ల, కలంకౌంటర్ :** పట్టణంలోని శ్రీ గంగా పార్వతి సమేత సోమేశ్వర స్వామి దేవస్థానంలో సుబ్బారావు గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి ప్రీతికరమైన రోజు బుధవారం భక్తులు అధిక సంఖ్యలో మాలాధారణ చేశారు, సుబ్బారావు గురు స్వామి మాట్లాడుతూ ప్రతి ఇంటిలో మాలాధారణ చేయాలని నియమనిష్టలతో 41 రోజులు దీక్ష చేయాలని ఆ ఇంటిలో కుటుంబ సభ్యులు అందరూ కూడా నియమనిష్టలతో ఉండాలని ఉన్నవాడైనా లేనివాడైనా అందరిదీ ఒకే కులం అయ్యప్ప కులం అని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ స్వామి ఆధ్వర్యంలో జరుగుతున్న స్వాములకు చద్ది కార్యక్రమంలో అధిక సంఖ్యలో స్వాములు అన్నప్రసాదాన్ని స్వీకరిస్తున్నారు అని స్వాములు ఎన్ని వేల మంది వచ్చినా అన్నప్రసాదానికి లోటు ఉండదని అన్నం సతీష్ ప్రభాకర్ స్వామి కుటుంబాన్ని అయ్యప్ప స్వామి ఎల్లవేళలా చల్లగా చూడాలని సుబ్బారావు గురుస్వామి అన్నారు.

## టిడిపి - జనసేన ఆత్మీయ సమావేశం



**పిడుగురాళ్ళ,కలంకౌంటర్ :** పల్నాడు జిల్లా పిడుగురాళ్ల సమీపంలోని వల్లెల గార్డెన్స్ లో జరిగిన తెలుగుదేశం జనసేన పార్టీల ఉమ్మడి ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న గురజాల మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసరావు. పలు మండలాల నుంచి హాజరైన ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు మండల కన్వీనర్లు పార్టీ ప్రజా ప్రతినిధులు.



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గా నామినేషన్ వేయుటకు జడ్పీటీసీ గిరిబాబు కు బీఫారం అందజేస్తున్న రీజినల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి, భీమిలి శాసనసభ్యులు అవంతి శ్రీనివాస్, విశాఖపట్నం జిల్లా అధ్యక్షులుకోలా గురువులు, జడ్పీటిసి అనురాధ తదితరులు

–విశాఖపట్నం,కలంకౌంటర్ :

# ప్రతి ఇంటికి సంక్షేమం అందిస్తున్నాం : హోం మంత్రి తానేటి వనిత







**కొవ్వూరు, కలంకౌంటర్ :** అర్హులైన ప్రతి ఒక్కరికీ కుల, మత, వర్గ, పార్టీలు, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని రాష్ట్ర హోంమంత్రి, ప్రకృతి విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 162వ రోజు పర్యటనను కొవ్వూరు మండలం పెనకనమెట్ట సావరంలో బుధవారం నిర్వహించారు. వందలాది నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. చిన్నారులు, మహిళలు, వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడుతూ వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటికి ప్రభుత్వం నుంచి అందుతున్న సంక్షేమాన్ని లెక్కలతో సహా కుటుంబ సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుండి అనేక సంక్షేమ పథకాలను అమలు రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి తీసుకొచ్చిన సంక్షేమాభివృద్ధి ద్వారా రాష్ట్రంలో పేదరికం 12 శాతం నుండి ఆరు శాతానికి తగ్గిందన్నారు. చెప్పినవే కాకుండా చెప్పని హామీలను కూడా చేసి చూపిస్తున్న ఘనత సీఎం జగన్ కే దక్కుతుందన్నారు. అందుకే ప్రజలందరూ ముఖ్యమంత్రి జగనే మా నమ్మకం, మా భవిష్యత్ అంటూ జననీరాజనం పలుకుతున్నారన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సీఎం రూపొందించారని ఆమె తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని సచివాలయ సిబ్బంది, అన్ని శాఖల అధికారులను హోంమంత్రి తానేటి వనిత ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విచక్షణతో ఓటు వేసి సరైన ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలి

**● కాంగ్రెస్ గెలిస్తే ధరణి బంగాళాఖాతానికి..రైతులు అరేబియా సముద్రానికి ● రాష్ట్రంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం ● ఆ పార్టీని గెలిపిస్తే దళారీ రాజ్యం : సీఎం కేసీఆర్**



**బోధన్,కలంకౌంటర్ :** త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే ధరణి బంగాళాఖాతానికి, రైతులు అరేబియా సముద్రంలోకి వెళ్తారని భారాస అధినేత, సీఎం కేసీఆర్ అన్నారు. ఆ పార్టీని గెలిపిస్తే దళారీ రాజ్యం వస్తుందని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజల కోసమే భారాస కృషి చేస్తోందని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజామాబాద్ జిల్లా బోధన్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ మాట్లాడారు. సమైక్య రాష్ట్రంలో నిజాంసాగర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ముంచింది. దానికి భారాస ప్రభుత్వం పూర్వ వైభవం తెచ్చింది. ఇది మీ కళ్ల ముందున్న సాక్ష్యం. రాష్ట్రంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఏనాడైనా రైతుబంధు గురించి ఆలోచన చేసిందా? ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. రైతుబంధు దుబారా అని కాంగ్రెస్ నేత ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శిస్తున్నారు. రైతుబంధు దుబారానా?ధరణి తీసేస్తే రైతుబంధు డబ్బులు బ్యాంకు ఖాతాల్లోకి ఎలా వస్తాయి?రైతులకు ఇస్తున్న 24 గంటల ఉచిత విద్యుత్ దుబారా అని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ అంటున్నారు. కాంగ్రెస్ గెలిస్తే రైతులకు 3 గంటల కరెంటుతో సరిపెడతారు. అభ్యర్థుల గుణగణాలను ప్రజలు దృష్టిలో ఉంచుకోవాలి. విచక్షణతో ఓటు వేసి సరైన ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని కేసీఆర్ అన్నారు.

# రాష్ట్రంలో కులగణన చేపట్టడం చరిత్రాత్మకం

**● బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణు**




**2రామచంద్రపురం,కలంకౌంటర్ :** గ్రామ స్వరాజ్యాన్ని ఆకాంక్షించిన మహాత్మా గాంధీ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో చరిత్రాత్మకమైన నిర్ణయంతో కులగణనకు శ్రీకారం చుట్టారని రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ వెల్లడించారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజకవర్గం రామచంద్రపురం మండలం నేల పర్తిపాడు గ్రామంలోని రెండు క్లస్టర్లలో బీసీ కులాల సమగ్ర కుల గణన ప్రక్రియ ప్రారంభ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వేణు మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాకపూర్వం కుల గణన జరిగిందని, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జనాభా గణన జరిగింది, తప్ప కులగణన జరగలేదన్నారు. కుల గణన చేపట్టాలని ప్రయత్నాలు జరిగిన ప్పటికీ కొన్ని అనివార్య కారణాల వలన జరగలేదన్నారు. బీసీ కులాల మనోవభావాలను పరిగణలోకి తీసుకొని వారికి న్యాయం జరగాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారన్నారు. పేదరికంలో మగ్గుతున్న, పేదరికం శాపంగా భావిస్తున్న ఆయా వర్గాల్లో సమాన అవకాశాలు కల్పించే దిశగా రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా కొన్ని జిల్లాల్లో కులగణను చేపట్టడం అందులో భాగంగా రామచంద్రపురం నియోజవర్గం లోని నేలపార్తిపాడు గ్రామంలో చేపట్టడం బీసీ మంత్రిగా తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు మంత్రి తెలిపారు. కులగణన వలన రాష్ట్రంలో 145 బీసీ, 58 ఎస్సీ, ఎస్టీ కులాల వారికి సముచితమైన న్యాయం చేకూరుతుందని మంత్రి పేర్కొన్నారు. బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమాజంలో అట్టడుగున ఉన్నవారికి కనీస మౌలిక వసతులు కల్పించి, వారు సుఖంగా జీవించాలని కోరుకున్నారన్నారు. అదేవిధంగా గ్రామ స్వరాజ్యం ద్వారా గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా గ్రామ స్వపరిపాలన ఉండాలని మహాత్మా గాంధీ ఆకాంక్షించారన్నారు. సావిత్రిబాయి పూలే గారిని ఆదర్శంగా తీసుకొని మహిళలకు సముచిత గౌరవం దక్కేలా, ప్రతి పథకంలో మహిళలకు పెద్ద పీట వేస్తూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని అన్నారు.

# వెలంపల్లి విస్తృత పర్యటన

**● గతంలో నియోజకవర్గం అభివృద్ధి గాలికి వదిలేశారు ● మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాస రావులి**







**విజయవాడ,కలంకౌంటర్ :** స్థానిక 47వ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలను బుధవారం మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. డివిజన్ లో జరగాల్సిన అభివృద్ధి పనుల గురించి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ ఈ రోజు 47 వ డివిజన్ పరిధిలోని ట్రైనర్ పేట తదితర ప్రాంతాలు పర్యటించడం జరిగిందన్నారు. కొండప్రాంతం అంతా పర్యటించమన్నారు. కొండ ప్రాంతంలో కొంత కరెంట్ స్తంభాల ఇబ్బంది చెప్పారని , వాటిని త్వరితగతిన అభివృద్ధి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. మెట్లు డ్రెయిన్లు, అభివృద్ధి చేస్తామన్నారు. ర్యాంప్ లు వేస్తున్నాం. అన్ని అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. మా దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. నియోజకవర్గం అంతా అభివృద్ధి చేస్తున్నామన్నారు. గతంలో నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేసిన వ్యక్తి జలీల్ ఖాన్ అని దుయ్యబట్టారు. మా హయాంలో అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేస్తున్నాం అని అన్నారు. స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తున్నామన్నారు. గ్రౌండ్ అభివృద్ధి చేశామని, యువకులు క్రికెట్ ఆడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి,స్థానిక కార్పొరేటర్ గోదావరి గంగా, కురకుల నాగ,దెరంగుల రమణ, జోషి, యరజర్ల మురళి, జోషి, కాళీ,అయిత కిషోర్, దుర్గాప్రసాద్, వెంకట్రావు, శిరం వెంకట్రావు, దుర్గ,విజయలక్ష్మి,ఇంద్ర, వెంకటేష్,జోజి, బోయళ్ళ రాజేష్, కార్యకర్తలు, అభిమానులు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

# బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించిన ఇంటూరి



**కందుకూరు,కలంకౌంటర్ :** పట్టణంలో 13వ వార్డు బండపాలెం, ఆనందపురం రోడ్డు ప్రాంతంలో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి తిరుగుతూ టిడిపి పార్టీ మినీ మేనిఫెస్టోను వివరించిన నియోజకవర్గ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆడబిడ్డ నిధి పథకం ద్వారా 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళ ఖాతాలో నెలకు 1500 రూపాయలు జమ చేస్తాం.తల్లికి వందనం పథకం కింద ప్రతి ఇంట్లో చదివే పిల్లలందరికీ, ఒక్కొక్కరికి ఏడాది 15 వేల రూపాయలు అందిస్తాం.ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచిత పంపిణీ.మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం... ఇలా పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ పథకాలన్నీ ఎలాంటి నిబంధనలు లేకుండా చంద్రబాబు నాయుడు కచ్చితంగా అమలు చేస్తారని,స్థానికులకు షూరిటీ బాండ్లను నాగేశ్వరరావు అందించారు.రాబోయే ఎన్నికల్లో కందుకూరులో తనను ఆశీర్వదించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, వార్డు అధ్యక్షులు యల్లంటి మాల్యాద్రి, స్థానిక నాయకులు, ఇతర నాయకులు పాల్గొన్నారు..

# ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే



**కందుకూరు,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే వై ఏపీ నీడ్స్ వైస్ జగన్ కార్యక్రమం కందుకూరు అర్బన్ పరిధిలోని సచివాలయం-6 పరిది కోటారెడ్డి నగర్-2 గోకరాజుపాలెంలో ఘనంగా ప్రారంభమయ్యింది. ఈ సందర్భంగా జెసిఎస్ కోఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారని అన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ కార్యక్రమాన్ని అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేనిని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలు కులాలు, మతాలు చూడకుండా, ఎవరు సిఫార్సు లేకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందజేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో జె.సి.ఎస్ కోఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్, పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, వైయస్సార్సీపి నాయకులు రావులకొల్లు బ్రహ్మానందం, సచివాలయ కన్వీనర్లు షేక్ రహీమ్, దేవిశెట్టి రాజేష్, దండే రమేష్ మరియు వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.












Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com